News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :248 | ఖమ్మం | బుధవారం, అక్టోబర్ 23, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఫోర్త్ సిటీలో ఫ్యాషన్ వర్సిటీ

## సియోల్ యంగ్ వన్ కార్పొరేషన్ చైర్మన్‌తో మంత్రుల చర్చలు



సియోల్ నుంచి 'వెలుగు' ప్రతినిధి : రాష్ట్రంలో ఫ్యాషన్ టెక్నాలజీ వర్సిటీ ఏర్పాటుకు సౌత్ కొరియా కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన యంగ్ వన్ కార్పొరేషన్ సానుకూలత వ్యక్తం చేసింది. ఫోర్త్ సిటీలో 20 ఎకరాలు కేటాయిస్తే ఫ్యాషన్ టెక్నాలజీ వర్సిటీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని పేర్కొంది. సియోల్ పర్యటనలో ఉన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం మంగళవారం సియోల్ లోని యంగ్ వన్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, కంపెనీ చైర్మన్ కిహాక్ చుంగ్ తో సమావేశమైంది. ఈ సందర్భంగా ఫ్యాషన్ టెక్నాలజీ వర్సిటీ గురించి ఆ సంస్థ చైర్మన్ కిహాక్ ఆసక్తి చూపించారు. టెక్స్ టైల్ రంగంలో వస్తున్న అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా ఈ యూనివర్సిటీ ఉంటుందని, దీంతో హైదరాబాద్ కేం ద్రంగా భారత వస్త్ర పరిశ్రమ గణనీయ వృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు ఫోర్త్ సిటీలో 20 ఎకరాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే ఫోర్త్ సిటీ భూ వినియోగంపై త్వరలో కొత్త ల్యాండ్ పాలసీని ప్రకటించనున్నామని, నూతన విధానానికి అనుగుణంగానే భూ కేటాయింపు ఉంటుందన్నారు.

**మార్చిలోపు కేఎంటీపీలో మరో 4 యూనిట్లు..**

టెక్స్ టైల్ రంగంలో ప్రపంచంలోనే దిగ్గజ వస్త్ర తయారీ కంపెనీగా యంగ్ వన్ కు పేరుంది. వరంగల్ లోని

వివరాలు 2లో..




# ఎన్ఐసీకి ధరణి

మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

ప్రైవేటు నుంచి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు..

## పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ టెన్యూర్
- ఈ నెల 25న సెక్రటేరియట్‌లో జాయింట్ మీటింగ్

వివరాలు 2లో..

హైదరాబాద్: ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీ(నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్)కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది.

# కేటీఆర్ దండుపాళ్యం గ్యాంగ్ లీడర్




- రేవంత్ రెడ్డిని ఎలా తిట్టాలో ఆయన వద్దే శిక్షణ తీసుకో: కేటీఆర్ కు జగ్గారెడ్డి సలహా
- "మిమ్మల్ని ఎలా తిట్టాలో కేటీఆర్‌కు శిక్షణ ఇవ్వండి" అని సీఎంకు సూచిస్తానన్న జగ్గారెడ్డి
- కేటీఆర్ దండుపాళ్యం నాయకుడని విమర్శ
- రేవంత్ రెడ్డి తిట్ల దండకం అందుకుంటే కేటీఆర్ తట్టుకోలేడన్న జగ్గారెడ్డి

వివరాలు 2లో..

# కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్

## తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగిన ఈటల రాజేందర్



- సీఎంలను మార్చాలనుకున్నప్పుడు మతకల్లోలాలు సృష్టించిన పార్టీ అని ఆరోపణ
- సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహిస్తే దుండగులు చేరారన్న ఈటల
- కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని కాంక్షిస్తుందన్న రాజేందర్

వివరాలు 2లో..

## వక్ఫ్ లా జేపీసీ సమావేశంలో

# రచ్చ రచ్చ..

### బాటిల్ పగలగొట్టిన టీఎంసీ ఎంపీ..చేతికి గాయం



- వక్ఫ్ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో అనూహ్య ఘటన
- ఢిల్లీలో వక్ఫ్ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ భేటీ
- బీజేపీ ఎంపీ అభిజిత్, టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ మధ్య వాగ్వాదం
- గాజుతో తయారైన వాటర్ బాటిల్ విసిరిన కల్యాణ్ బెనర్జీ
- ఈ క్రమంలో కల్యాణ్ బెనర్జీకి గాయాలు
- ఆసుపత్రికి తీసుకెళ్లిన ఒవైసీ, సంజయ్ సింగ్

వివరాలు 2లో..

# కాంగ్రెస్ లో ఉండలేను



- జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్య
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత కార్యకర్తలకే భరోసా లేదన్న జీవన్ రెడ్డి
- నీ పార్టీకో దండం అంటూ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం

వివరాలు 2లో..

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్యను నిరసిస్తూ జీవన్ రెడ్డి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సొంత ప్రభుత్వంపైనే ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలకే భరోసా లేదని

# హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్



- నేడు కడప జిల్లాలో పర్యటించనున్న వైసీపీ అధినేత
- గుంటూరు నుంచి హెలికాప్టర్ లో బద్వేల్ కు వెళ్లనున్న జగన్
- రాత్రికి పులివెందులలో బస

బద్వేల్ లో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ బాలిక హత్యకు గురైన సంగతి తెలిసిందే. హత్యకు గురైన బాలిక కుటుంబ సభ్యులను వైసీపీ అధినేత జగన్ పరామర్శించనున్నారు. కడప జిల్లాలో జగన్ పర్యటించనున్నారు. గుంటూరు నుంచి

వివరాలు 2లో..

# సర్కారు భూమి కబ్జా కేసు..నిర్మాత శివరామకృష్ణ, మరో ఇద్దరు అరెస్ట్

## నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి 84 ఎకరాలు కబ్జా

## అది సర్కారు భూమేనని తేల్చిన సుప్రీంకోర్టు



నకిలీ డాక్యుమెంట్లతో కోట్లాది రూపాయల విలువైన 84 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయాలని

వివరాలు 2లో..

# ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా... వాట్సాప్ లో ఇస్తుంది మెటా

- యువగళంలో సర్టిఫికెట్ల కోసం ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేశ్
- వాట్సాప్ ద్వారా జారీ చేసే ఏర్పాటు చేస్తానని లోకేశ్ హామీ
- అధికారంలోకి రాగానే మాట నిలుపుకునే ప్రయత్నం
- వాట్సాప్ మాతృసంస్థ మెటాతో కీలక ఒప్పందం



కుల ధృవీకరణ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు,

వివరాలు 2లో..

# గంగారెడ్డి మర్డర్ వెనక ఎవరున్నా వదిలే ప్రసక్తే లేదు

## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడు మోర గంగారెడ్డి హత్య జగిత్యాల నియోజకవర్గంలో సంచలనంగా మారింది. మోర గంగారెడ్డిని దుండగులు కిరాతకంగా హతమార్చారు. ఈ క్రమంలో గంగారెడ్డి హత్య ఘటనపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం

వివరాలు 2లో..

# ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు

- ఇటీవల అత్యాకోడళ్లపై అత్యాచారం
- బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని బలి
- కూటమి ప్రభుత్వ పెద్దలను లక్ష్యంగా చేసుకున్న వైసీపీ నేతలు
- నేడు బద్వేలులో ఇంటర్ విద్యార్థిని కుటుంబీకులకు జగన్ పరామర్శ
- వైసీపీ విమర్శలకు ఘాటుగా బదులిచ్చిన హోంమంత్రి అనిత

వివరాలు 2లో..

అత్తాకోడళ్లపై అత్యాచారం, బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని హత్యకు గురికావడం వంటి అంశాల్లో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శిస్తుండడం తెలిసిందే. సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, మంత్రి నారా లోకేశ్ ను, హోంమంత్రి అనితను వైసీపీ నేతలు లక్ష్యంగా చేసుకుని వాగ్బాణాలు



# ఎన్ఐసీకి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు

బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల ట్రాన్సాక్షన్స్ అయినట్లు సమాచారం.

**సమస్యలతో సతమతం**

ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్ భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూములు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం.

ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది.

**25న జాయింట్ మీటింగ్**

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది.

# ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా... వాట్సాప్ లో ఇస్తుంది మెటా

- మొదటి పేజి తరువాయి

నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సాప్ లో ఒక టెక్స్ట్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు,సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే... వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు మెటా అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది.

మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని పౌర సేవలు ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్ పథ్ లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ (ఒప్పందం) చేసుకున్నారు.

**యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి: మంత్రి నారా లోకేశ్**

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి... మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే వాట్సాప్ లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా నేడు మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం: మెటా ఇండియా**

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ ప్రకటించారు.

అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు

- మొదటి పేజి తరువాయి

విసురుతున్నారు.

అంతేకాదు, వైసీపీ అధినేత జగన్ రేపు బద్వేలు వెళ్లి ఇంటర్ విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. దీనిపై ఏపీ హోంమంత్రి అనిత స్పందించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో అనిత మీడియా సమావేశం నిర్వహించారు.

నేరస్థులు, నేర చరిత్ర కలిగినవారు అధికార ముసుగులో వ్యవస్థల్ని దుర్వినియాగం చేసిన వారు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు తన విజన్ తో పోలీస్ వ్యవస్థతో సహా వ్యవస్థలన్నిటినీ పునరుద్ధరిస్తుంటే... బాబాయిని చంపించిన వారు, గత ఐదేళ్లలో మహిళలపై జరిగిన వేల నేరాలపై స్పందించని పులివెందుల ఎమ్మెల్యే గారు ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారని వ్యంగ్యం ప్రదర్శించారు.

"2014–2019 మధ్య కాలంలో చంద్రబాబు శాంతిభద్రతలు, రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించేలా పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. 2014–2019 మధ్య %జజుచీూ% లో డేటా అప్ లోడ్ చేయడంలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది.

జన సమూహం ఎక్కువగా ఉండే చోట ఫింగర్ ప్రింట్స్ సిస్టం కిట్ తో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులని గుర్తించటం సులువయ్యేది. జగన్ వచ్చాక ఫింగర్ ప్రింట్స్ సిస్టం నిర్వహణ కోసం ఐదేళ్ల కాలానికి రూ.10 కోట్లు ఖర్చు పెట్టకుండా ఆ వ్యవస్థని మూలన పెట్టేశారు. అలాంటి వ్యక్తి ఈ రోజు శాంతి భద్రతల గురించి మాట్లాడటం సిగ్గు చేటు. జగన్ రెడ్డి హయాంలో నడిరోడ్డు మీద హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవి. జగన్ రెడ్డి ఇంటికి కూత వేటు దూరంలో గంజాయి బ్యాచ్ అత్యాచారం చేస్తే ఒక్క మాట మాట్లాడలేదు. జగన్ రెడ్డి పాలనలో %చీజ=దీ% నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద 2,04,418 నేరాలు నమోదయ్యాయి. ఐదేళ్లపాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపై మాట్లాడని వ్యక్తి ఇప్పుడు శవ రాజకీయం కోసం ప్రాకులాడడానికి సిగ్గు పడాలన్నారు. 21 రోజుల్లో శిక్ష అంటూ చట్టబద్ధత లేని దిశా చట్టంతో హడావిడి చేసి 2018 లో టీడీపీ ప్రభుత్వం పెట్టిన 'ఫోర్త్ లయన్' యాప్ పేరు మర్చి దిశా యాప్ అని చెప్పి మగవాళ్లతో కూడా డౌన్ లోడ్ చేయించారు. దిశా యాప్ లేకపోవటం వల్లనే నేరాలు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. మరి మీ హయాంలో దిశా యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయి?

గత ఐదేళ్లుగా పోలీసులని నేరాల అదుపు చేయడం కోసం కాకుండా తెలుగుదేశం, జనసేన నాయకులని వేధించడం కోసం ఉపయోగించారు. జగన్ రెడ్డీ...

మీ హయాంలో మీ నియోజకవర్గంలో నాగమ్మ, రమ్య, అనూష, శ్రీ లక్ష్మి ఇంత మందిపై అఘాయిత్యాలు జరిగినప్పుడు ఎందుకు పరామర్శించలేదు? ఇప్పుడు శవ రాజకీయం చేయడం కోసం కూటమి ప్రభుత్వంపై బురద జల్లడానికి పరామర్శలకు వెళుతున్నారా? రమ్య హత్య జరిగినప్పుడు పరామర్శకు వెలుతుంటే లోకేశ్ ను, నన్నూ అడ్డుకుని ఇబ్బందులు పెట్టారు. బెంగళూరులో రెస్ట్ తీసుకుంటూ అప్పుడప్పుడు రాష్ట్రానికి విజిటింగ్ కు వచ్చే జగన్... చంద్రబాబు గురించి, లోకేశ్ గురించి, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు!" అంటూ అనిత ధ్వజమెత్తారు.

# కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్

కాంగ్రెస్ పార్టీపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీది చాలా నీచమైన కల్చర్ అని, పార్టీలో ముఖ్యమంత్రులను మార్చాలని భావించినప్పుడు కూడా మతకల్లోలాలు సృష్టించిన పార్టీ అని ఆరోపించారు. 1978లో చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్ మంటల్లో మాడిపోయి... ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. చెన్నారెడ్డిని గద్దె దింపాలని ఈ మతకల్లోలాలు సృష్టించారన్నారు. 1982, 1983లోనూ ఇలాంటి ఘర్షణలకు కాంగ్రెస్ కారణమైందన్నారు.

**ర్యాలీలోకి దుండగులు ప్రవేశించారు**

ఇటీవల సికింద్రాబాద్‌లో తాము ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించామని, బీజేపీ కార్యకర్తల ముసుగులో కొందరు దుండగులు తమ ర్యాలీలో చేరి రాళ్లు, చెప్పులు విసిరారని మండిపడ్డారు. పారిపోతున్న వారిని పట్టుకొని మరీ పోలీసులు చితకబాదినట్లు వెల్లడించారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుందన్నారు. తమ పార్టీలో ప్రతీకారం అనేది ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదమని, కానీ మతోన్మాదులను ప్రోత్సహిస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో ఎన్నో సందర్భాలలో బాంబులు పేలాయని ఆరోపించారు. ఈ పేలుళ్లలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందన్నారు.

# వక్ఫ్ లా జేపీసీ సమావేశంలో రచ్చ రచ్చ..

వక్ఫ్ లా జేపీసీ సమావేశంలో గందరగోళం నెలకొంది. మంగళవారం ( అక్టోబర్ 22) సమావేశం జరుగుతుండగా.. నేతల మధ్య వాగ్వాదం ముదిరింది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ గ్లాస్ బాటిల్ ను తీసుకొని టేబుల్ పై కొట్టారు . దీంతో అతని చేతికి తీవ్రగాయమైంది. సమావేశాన్ని మధ్యంతరంగా నిలిపివేశారు. బీజేపీ నేత అభిజిత్ గంగోపాధ్యాయతో వాగ్వాదం సందర్భంగా బెనర్జీ బాటిల్ ను పగలగొట్టినట్లు తెలుస్తోంది. 2024 ఆగస్టులో లోక్ సభలో ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పరిశీలనకు పంపిన విషయం తెలిసిందే.. మంగళవారం జేపీసీలో వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ కమిటీకి బీజేపీకి చెందిన జగదాంబిక పాల్ అధ్యక్షత వహించారు. కమిటీ అధికార, ప్రతిపక్ష నేతల అభిప్రాయాలను తెలుసుకుంటున్న సమయంలో బీజేపీ తీవ్ర అభ్యంతర పదజాలం వాడిందని ప్రతిపక్షాలు ఆరోపించారు. ఇదే ఆరోపణలపై విపక్ష పార్టీలపై బీజేపీ ఎదురు దాడికి దిగింది. ఈ క్రమంలో కమిటీ చైర్ పర్సన్ జగదాంబిక పాల్ సమావేశాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించకుండా బీజేపీ సభ్యులకు సపోర్టు చేశారని.. అందుకే వారంతా అభ్యంతరకర పదజాలం వాడారని ప్రతిపక్షాలు తెలిపాయి.

# కేటీఆర్ దండుపాళ్యం గ్యాంగ్ లీడర్

రేవంత్ రెడ్డిని ఎలా తిట్టాలో... ఎలా అటాక్ చేయాలో... ఆయన వద్దకే వెళ్లి శిక్షణ తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి చురక అంటించారు.

నీకు ట్రెయినింగ్ కావాలంటే తాను సీఎం రేవంత్ రెడ్డికి చెప్పి ఇప్పిస్తానన్నారు. మిమ్మల్ని ఎలా టార్గెట్ చేయాలో కేటీఆర్‌కు అర్థం కావడం లేదు... మీరే ప్రత్యేకంగా క్లాస్ ఇవ్వండని తాను ముఖ్యమంత్రికి చెబుతానన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేటీఆర్ దండుపాళ్యం నాయకుడని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి బీఆర్ఎస్ కూడా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిపోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కష్టపడి ఒక్కో మెట్టు ఎక్కి సీఎం స్థాయికి వచ్చాడన్నారు. పేదప్రజల బాధలు ఆయనకు తెలుసునన్నారు. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి తిట్లదండకం అందుకుంటే కేటీఆర్ తట్టుకోలేడన్నారు. కేటీఆర్ ఓ నాజూకు లీడరని ఎద్దేవా చేశారు. ఆయన తండ్రి కేసీఆర్‌కు మాత్రం బాధలు తెలుసునని... ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని రాజకీయంగా పైకి ఎదిగారన్నారు. కానీ కేటీఆర్ అలా కాదన్నారు. తాము బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగానే ఎదుర్కొంటామన్నారు. కేసులు, పోలీసులు అంటూ బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయడం తమకు అవసరం లేదన్నారు.

వికారాబాద్ జిల్లాలోని దామగుండం నేవీ రాడార్ ప్రాజెక్టుపై కేటీఆర్ విమర్శలు పిల్లచేష్టలన్నారు. కనీస రాజకీయ అవగాహన లేని నాయకుడని మండిపడ్డారు. ఐదారు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ ఫండింగ్ చేసిందని ఆరోపించారు. కర్ణాటకలో కుమారస్వామి పార్టీకి ఫండింగ్ చేయలేదా? అని ప్రశ్నించారు. కేజ్రీవాల్‌కు కూడా పంపినందుకే బీజేపీ ఆయన చెల్లి కవితను జైల్లో పెట్టిందన్నారు. నవీన్ పట్నాయక్‌కు కూడా ఫండింగ్ చేశారని ఆరోపించారు. కానీ తమ పార్టీపై నిందలు వేయడం ఏమిటన్నారు.

# కాంగ్రెస్ లో ఉండలేను

- మొదటి పేజి తరువాయి

ఆయన అన్నారు. తాను ఎవరికీ భరోసా ఇచ్చే స్థితిలో లేనని చెప్పారు.

"నీకో దండం... నీ పార్టీకో దండం" అంటూ విప్ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీవన్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ చేయగా... తాను కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని, పార్టీ కోసం తన నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇచ్చారంటూ ఫోన్ కట్ చేశారు.

## హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

- మొదటి పేజి తరువాయి

హెలికాప్టర్ లో ఆయన బద్వేల్ కు చేరుకుంటారు. బద్వేల్ లోని రామాంజనేయ నగర్ లో ఉన్న బాలిక కుటుంబ సభ్యులను ఆయన కలవనున్నారు. వారిని పరామర్శించి, ఓదార్చనున్నారు. అనంతరం అక్కడి నుంచి పులివెందులకు చేరుకుంటారు. రేపు రాత్రి పులివెందులలో బస చేస్తారు. మరోవైపు, బాలికను హత్య చేసిన విఘ్నేశ్ ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి విదితమే.

## తెలంగాణలో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

తెలంగాణలో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశముందని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఈ నెల 22, 23 తేదీల్లో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ నెల 22న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైద్రాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. 23న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది.

## గంగారెడ్డి మర్డర్ వెనక ఎవరున్నా వదిలే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

(అక్టోబర్ 22) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్త గంగారెడ్డి హత్య వెనక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని.. నిందితులను కఠినంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు. గంగారెడ్డి మరణంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో మాట్లాడానని.. ప్రధాన అనుచరుడు హత్యకు గురికావడంతో ఆయన ఆవేదనకు గురి అయ్యారని తెలిపారు.

అనుచరుడి మరణంతో బాధలో ఉండే కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేనని అన్నారని చెప్పారు. జీవన్ రెడ్డి పార్టీ సీనియర్ నేత అని.. ఆయన ఆవేదనను అర్థం చేసుకుంటామన్నారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వచ్చిన చోట కొంత ఇబ్బంది ఉందన్న మహేష్ గౌడ్.. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ అంశాన్ని మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగించామని చెప్పారు. కాగా, ప్రధాన అనుచరుడు హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి తీవ్ర ఆవేదనకు గురి అయ్యారు. హత్యకు నిరసనగా రోడ్డుపై బైఠాయించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## సర్కారు భూమి కబ్జా కేసు..నిర్మాత శివరామకృష్ణ, మరో ఇద్దరు అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

ప్రయత్నించిన కేసులో టాలీవుడ్ నిర్మాత శివరామకృష్ణ, మరో ఇద్దరిని ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను జడ్జి ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు. ఓయూ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాయదుర్గంలోని 84 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయాలని ప్లాన్ వేసిన శివరామకృష్ణ తార్నాక స్టేట్ ఆర్కీవ్స్ లోని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొత్తిని చంద్రశేఖర్ సాయంతో నకిలీ పత్రాలు సృష్టించాడు.

ఈ నకిలీ ప్రతాల సహాయంతో బిల్డర్ మారగొని లింగం గౌడ్ సహాయంతో ఆ భూమిని కబ్జా చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాడు. కబ్జాకు గురైన స్థలానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి శివరామకృష్ణ కబ్జా చేసినట్లు గుర్తించిన ప్రభుత్వం 2003లో కోర్టులో కేసు వేసింది. హైకోర్టులో శివరామకృష్ణకు అనుకూలంగా తీర్పు రావడంతో ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. సుప్రీంకోర్టు ఇరువైపులా వాదనలు విన్న తరువాత శివరామకృష్ణ ఆర్కియాలజీ విభాగ ఉద్యోగి సహకారంతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి 84 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాచేసినట్టు నిర్ధారించింది. ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదని, శివరామకృష్ణ ప్రభుత్వ భూమిలోకి ట్రెస్‌పాస్‌అయ్యాడని తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పు మేరకు సంబంధిత స్థలాన్ని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం ఈ నెల 19న శివరామకృష్ణ, చంద్రశేఖర్, లింగంగౌడ్ లపై ఓయూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు 420, ఫోర్జరీ ఆరోపణలతో కేసు నమోదు చేసి, నిందితులను ఇటీవల అరెస్ట్ చేశారు.

## ఫోర్త్ సిటీలో ఫ్యాషన్ వర్సిటీ

- మొదటి పేజి తరువాయి

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ (కేఎంటీపీ)లో ఈ సంస్థకు ఇప్పటికే ప్రభుత్వం 298 ఎకరాలు కేటాయించగా.. ఇందులో ఒక యూనిట్ ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. ఇక్కడ తయారవుతోన్న ట్రెక్కింగ్ స్పోర్ట్ వేర్ టీషర్టులు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి. రూ.840 కోట్లతో మొత్తం11 యూనిట్లు ఏర్పాటుచేస్తామని కంపెనీ గతంలో ప్రకటించింది. మిగతా యూనిట్ల ప్రారంభం గురించి కూడా సమావేశంలో మంత్రులు ప్రస్తావించారు. వచ్చే ఏడాది మార్చిలోపు మరో నాలుగు యూనిట్లు ఏర్పాటు చేస్తామని కిహాక్ చుంగ్ అన్నారు. మిగతా యూనిట్లను ఆ తర్వాత ప్రారంభిస్తామన్నారు. వరంగల్ కేంద్రంగా కేఎంటీపీ నుంచి ఉత్పత్తి అవుతున్న తమ వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని యూనిట్లు వస్తే వ్యాపారం మరింత పెరుగుతుందని తెలిపారు. వరంగల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే తమకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. దీనికి స్పందించిన మంత్రులు.. మామునూరు ఎయిర్ స్ట్రిప్ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. ఏడాదిన్నరలో మామునూరు ఎయిర్ స్ట్రిప్ ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అయితే, యంగ్ వన్ కార్పొరేషన్ చైర్మన్ గా తన కూతురు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనుందని, వచ్చే ఏడాది ప్రారంభంలో కేఎంటీపీ కొత్త యూనిట్ల ప్రారంభానికి ఆమె వస్తారని మంత్రులకు కిహాక్ చుంగ్ తెలిపారు. సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ పాల్గొన్నారు.


## తడసిన వరిదన్యాని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



అక్టోబర్ 22 (సీ కే న్యూస్ ) చేగుంట: గత రెండు మూడు రోజులుగ, తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో 5 నెలలు కష్టపడి పండించిన పంట చేతికివచ్చిన పంట తడిసి ముదవడంతో రైతన కొంత కోసిన ధాన్యాన్ని రోడ్డుపై అరపేటగా మరి కొంతమంది రైతుల పంట కోతకు వచ్చింది, కోసిన వరి పంటను కల్లాలపై ఆరబెట్టడానికి కలలు లేక రోడ్లపై ధాన్యాన్ని ,ఎలా ఏమి చేయాలో అర్థం కాలేక వర్షాలతో అతలాకుతలమైతున్న రైతన్న, వెంటనే తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరరు

## పల్లె దావకానకు ఫర్నిచర్ అందజేత






అక్టోబర్ 22 (సి కె న్యూస్)చేగుంట మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ రోడ్ వద్ద.పల్లె దావకానకు ఫర్నిచర్ అందజేసిన,

ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, చేగుంట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అనిల్ కుమార్ ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి, డాక్టర్,అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఒక టేబుల్, 12 కుర్చీలు పల్లె దవఖానకు అయిత పరంజ్యోతి అందజేశారు. ఈ సందర్భంగా అయిత పరంజ్యోతి మాట్లాడుతూ పల్లె దావకాన ను ప్రతి ఒక్కరూ, ఉపయోగించుకోవాలని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రతిరోజు ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రభుత్వ డాక్టర్ అనిల్ కుమార్, ఫార్మసిస్ట్ రాజేష్, సిహెచ్ఓ కిషన్ ,సంపతి ఏఎన్ఎం నాగమణి, ఏఎన్ఎం కిరణ్ కుమారి,ఆశ వర్కర్లు నాగమణి, షేక్ అమ్మ, జూకంటి రాజు,సంద్రుగు రాములు, దా సోది రాజు శెట్టి, సోమ వెంకటి,దుర్గి శివరాజ్, టి గణేష్,తలారి నల్ల పోచయ్య, కటిక శ్రీనివాస్, పులమైన రఘు, రాములు, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి : తపస్







అక్టోబర్ 22 (సీకే న్యూస్) చేగుంట : తపస్ ఆధ్వర్యంలో చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ

ఉపాధ్యాయులకు రావలసిన 5 పెండింగ్ %ణూ%లను, %ూ=జ% ని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు, స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, %ఃూఖీ%, సరెండర్, మెడికల్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు వెంటనే చెల్లించాలని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం ప్లేస్ కి అమలు చేయాలని, నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి,తపస్ జిల్లా బాధ్యులు దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్,సుమతి రేఖ,శ్రీనివాస్,రేవతి,తిరుపతి, సిద్దిరాములు,సిద్ది రెడ్డి,అమరేశ్వరి,స్వరూప రాణి,సంగీత,వనిత, సంధ్య రాణి,మల్లారెడ్డి,మంజులత,వనిత, సరస్వతి,రాధ, రమాదేవి,రమ, జ్యోతిర్మయి, నర్సింహా రెడ్డి,భవాని, శారద, ఉమాదేవి, ఉమా మహేశ్వరి, రాజేశ్వర్, శృతి, తదితరులు పాల్గొన్నారు

# మోడెం వంశీని, జిమ్ కోచ్ జి.వి రామిరెడ్డిని, అభినందించిన ఐటిడిఏ పి.ఓ బి.రాహుల్.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22,భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో తెలంగాణ తరుపున ఇండియాకు బంగారు పతకాలు తీసుకువచ్చి దేశం యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచడం జరిగింది. అనునిత్యం వంశీ వెనక ఉండి, వంశీ విజయానికి కారణమైన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి రామిరెడ్డి ని కూడా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ప్రత్యేకంగా అభినందించారు. అంతే కాకుండా వంశి అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనటానికి రాను పోను ఖర్చులకు కాను, మరియు ఇతర ఖర్చులకు గాను, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన భోగాల శ్రీనివాస్ రెడ్డి, జి.వి రామిరెడ్డి, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజి, వాళ్ళ సహాయంతో అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలను సాధించటం లో అసోసియేషన్ సభ్యులను యొక్క కృషిని కూడా అభినందించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఐటీడీఏ పిఓ బి రాహుల్ మొదటి నుంచి వంశీ మీద నమ్మకం ఉంచి, తన అభిమానాన్ని చూపిస్తూనే ఆర్థిక సహాయం అందించే విషయంలో ముందుండి వంశి విజయానికి కారణమయ్యారని అనటంలో ఎటువంటి సందేహం లేదని అసోసియేషన్ సభ్యులందరూ కూడా భద్రాచలం ఐ టి డి ఏ పీ ఓ రాహుల్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఏ పీ ఓ జనరల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ, ఐటీడీఏ ద్వారా చాలా మందికి సాయం చేసాము కాని,

తీసుకున్న సాయానికి వంద శాతం న్యాయం చేసి, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు తీసుకుని వచ్చిన మోడెం వంశీ మొదటి స్థానం లో ఉంటాడు అని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి మరియు ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన పోలీస్ జాగిలం "జూనో" ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22,ఈ నెల 16 నుండి 19వ తారీకు వరకు హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2024 పోటీల్లో పేలుడు పదార్థాలు (ఎక్సప్లోజీవ్స్)ను కనిపెట్టే విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన జిల్లా పోలీస్ జాగిలం జూనో ను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో "జూనో" అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. జూనో హ్యాండ్లర్ హుస్సేన్ ను కూడా ప్రశంసించారు. ఇదే విధంగా జాతీయ స్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించే విధంగా శిక్షణను ఇప్పించాలని సూచించారు. ఈ విధంగా బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు జూనో కు ఎస్పీ రివార్డ్ ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఆర్ఎస్సై శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బొంబోతుల సాన్విక పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22,భద్రాచలం సెంటెన్స్ స్కూల్ నందు బొంబోతుల రాజీవ్ మౌనిక కుమార్తె చి" బొంబోతుల సాన్విక పుట్టినరోజు సందర్భంగా స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని ఘనంగా స్వాగతించి నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలందరూ మంచిగా చదువుకొని దేశ భవిష్యత్తులో విద్యార్థులే ప్రధాన పాత్ర పోషిస్తారని కావున మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోని స్కూల్ కి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు.

ఎమ్మెల్యే చేతుల మీద కేక్ కట్ చేసి, పిల్లలకు, స్కూల్ యాజమాన్యని కి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే విలువైన సమయాన్ని స్కూల్ విద్యార్థులకు కేటాయించి నందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, చుక్క సుధాకర్, ఎండి నవాబ్,పుల్లగిరి నాగేంద్ర , బండారు నాగేశ్వరావు, పూనెం కృష్ణ దొర, గాడి విజయ్, ఆకుల వెంకట్, జమిర్, సతీష్, ప్రవీణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు...

## యునానీ ఆయుర్వేదిక్ మందుల పంపిణీ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 21:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని గుండాల మండల కేంద్రంలో జ్వరం వచ్చిన తర్వాత తీవ్రమైన కీళ్ళ, ఒళ్ళు నొప్పులు భరించలేని బాధితులకు మానాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మొదటి విడత శుక్రవారం ఎనిమిది వందల మందికి యునానీ ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేసిన విషయం విధితమే. ఈ మందుల పంపిణీకి విశేష ఆదరణ లభించడం తో ప్రజల విజ్ఞప్తి మేరకు సోమవారం రెండవ విడతలో మరో ఎనిమిది వందల మందికి ఆయుర్వేదిక్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుండాల ఎస్సై రాజమౌళి, ప్రభుత్వ వైద్యాధికారి మనీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న విశేష ఆదరణ, ప్రజల విజ్ఞప్తి మేరకు మరో ఎనిమిది వందల మందికి ఈ మందులను పంపిణీ చేయడం జరిగిందని, ఈ యునానీ ఆయుర్వేదిక్ మందులు వాడిన తర్వాత ప్రజలు మరి కొంతమందికి పంపిణీ చేయాలని కోరడంతో మరలా అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానాల బ్రదర్స్ మానాల నారాయణ మూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, మానాల శ్రావణ్, మానాల ప్రణీత్, మానాల సతీష్, ఆర్యవైశ్య వాసవి క్లబ్ సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, అయితా శ్రీశైలం, అయితా పూజీత్, అయితా నాగ మల్లయ్య, తాటిపల్లి సత్యం, మానాల ఉపేందర్, గోలి కిరణ్, గుండాల ప్రెస్ క్లబ్ సభ్యులు, గ్రామస్థులు బత్తిని సాయన్న, గడ్డం లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిని దర్శించుకున్న ఎమ్మెల్యే



సికే న్యూ స్ యాదగిరిగుట్ట (మధు) అక్టోబర్ 22.. యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ని మంగళవారం ఎమ్మెల్యే మల్లేశం దర్శించుకొని ప్రత్యేక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదెలతో స్వాగతం తెలి పి. దర్శనం అనంతరం వేద ఆశీర్వ మనం తీ ర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్ర మంలో ఆలయ ఈవో భాస్కరరావు. ఆధికారులు . అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు...




పెబ్బేరు అక్టోబర్ /22 (సి కే న్యూస్)20,000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు...

పెబ్బేరు కు చెందిన ఓ కాంట్రాక్టర్ రోడ్డు వర్క్స్, పెయింటింగ్ బిల్లులు మంజూరు కోసం కాంట్రాక్టర్ల ను వేధించి మున్సిపల్ కమీషనర్ ఆదిశేషు లంచం అడగగా... ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చిన పెబ్బేరు కాంట్రాక్టర్ మహబూబ్నగర్ ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ వారి బృందంతో రెడ్ హ్యాండెడ్ గా 20వేల లంచాన్ని పట్టుకున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22,భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. భద్రాచలం పట్టణంకి చెందిన వారు ఆరోగ్యం బాగాలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత వారికి అందజేసారు...

శిల్పినగర్ కాలనీ చెందిన ఉపేందర్ కు 60 వేల రూపాయల చెక్కును అందజేసినందుకు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, గాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు...

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి. తపస్




అక్టోబర్ 22( సీ కే న్యూస్ )

చేగుంట:తపస్ మండలాధ్యక్షుడు తిగుల్ల స్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, డి ఏ లను మరియు పిఆర్సి లను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని, అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,ప్రభుత్వాన్ని కోరారు. ఈ

కార్యక్రమం లో, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు పూర్ణచంద్రరావు, రామకృష్ణ, శివరాములు, వెంకటేశం, రమేష్, ప్రసాద్, కిషన్, అశోక్ , దీప, పుష్పలత, స్వప్న, లత, మాధవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పై నిర్ణయం తీసుకోవాలి.

- ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పై సింగరేణి యాజమాన్యం తక్షణమే నిర్ణయం తీసుకొని అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం కార్పోరేట్ పరిధిలోని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి మేరకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చేసిన కృషి వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడానికి ఈనెల 7న స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగిందని, పర్మినెంట్ కార్మికుల వేతనాలకు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తగ్గించడానికి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని తీసుకున్న నిర్ణయం పట్ల సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా తక్షణమే నిర్ణయించాలని నాయకులు కోరారు. పెండింగులో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రాబోయే కాలంలో సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిర్వహించే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్, రాజు, చుక్కయ్య, ఆదిలక్ష్మి, సుజాత, విమలమ్మ, వెంకటేశ్వర్లు, రాము, అన్వర్, విష్ణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలను తక్షణమే పరిష్కరించండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు .



సికే న్యూస్.యాదగిరి గుట్ట మధు అక్టోబర్ 22

యాదగిరిగుట్ట పట్టణ సమావేశం మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ మాటూరి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ పట్టణంలో చాలా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాత గుట్ట రోడ్డు వద్ద బోర్డ్స్ అడ్డం పెట్టడం,రోడ్డు బాగా లేకపోవడం వలన భక్తులు పాత గుట్ట కి వెళ్లడం లేదన్నారు. తక్షణమే పాతగుట్టకు వెళ్లే రోడ్డు సమీపంలో సర్కిల్ ఏర్పాటు చేసి సూచిక బోర్డులు పెట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని వివిద ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు పాత పట్టణ బస్టాండులో ఆపకుండా వెళ్తున్నారన్నారు. అందుగ్గాను స్థానిక ప్రయానికులకు ఇబ్బందికరంగా మారిందని,బస్టాండ్ ఆవరణలో వ్యాపారాలు నడవక దుకాణాలు బందు చేసుకొనే పరిస్థితి వచ్చిందని అన్ని ప్రాంతాలనుంచి వచ్చే బస్సులను పట్టణ బస్టాండ్ లో ఆపాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 26 న బారత కమ్యూనిస్టు పార్టి(సిపిఐ) 100వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పెరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి గొప్పగాని రోజు మున్సిపల్ కొఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు, అరె పుష్ప, పి వెంకటేశం, బి రాములు, ఇస్తారి, యాదగిరి, ఇస్మాలు, శ్రీను,ప్రదీప్, సత్తిబాబు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నూతన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 21,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో నూతన సిసి రోడ్ల ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాలకు, అదేవిధంగా గ్రామపంచాయతీలో ప్రజల సమస్యలపై సమీక్ష సమావేశానికి విచ్చేసి అక్కడి ప్రజలతో మాట్లాడుతూ... సమస్యలు తెలుసుకుంటూ వాటిపై అధికారులతో చర్చిస్తున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కూనంనేని కృషితో రూ.16.70కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు.

- పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 .50 కోట్లు మంజూరు.
- సోములగూడెం బూడిదవాగు పై బ్రిడ్జి నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు.
- బేతంపూడి- నాణ్యతండ రోడ్డు, బ్రిడ్జికి రూ.2.50కోట్లు మంజూరు.
- బ్రిడ్జీలు, రోడ్ల నిర్మాణానికి మరో రూ.6.70కోట్లు మంజూరు.
- ప్రజాసమస్యల శాశ్వత పరిస్కారదిశగా అడుగులు.
- మారుమూల ప్రాంతాల అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తా : కూనంనేని.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22,కొత్తగూడెంలో సుదీర్ఘకాలంగా గ్రామీణ, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించి వాటి పరిస్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు నిర్విరామంగా చేస్తున్న కృషికి అనతికాలంలోనే ఫలితాలు లభిస్తున్నాయి. పట్టణంలోని పాత కొత్తగూడెం నుంచి చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి రహదారిలో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన కూనంనేని ప్రతిపాదనలు అందించిన ఫలితంగా బ్రిడ్జి, రోడ్డు నిర్మాణానికి రూ. 6.50కోట్లు మంజూరయ్యాయి. నణ్య తండా మీదుగా బేతంపూడి నుంచి నల్లవాగు వరకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 1.80 కోట్ల మంజూరి లభించింది, పాల్వంచ మండలంలోని సోములగూడెం రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 4.00కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలంలో గడ్డిగుట్ట తండా మీదుగా తెలగరామవరం నుంచి పులిగుండం తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి, పాల్వంచ మండలంలో పుల్లాయి గూడెం నుంచి ప్రభాత్ నగర్ వరకు గతంలో రూ.కోటి మంజూరు కాగా మరో రూ. 70 లక్షలు, లక్ష్మీ దేవిపల్లి మండలంలోని సీతారాంపురం గ్రామం నుంచి రూప్లా తండా రోడ్డులో రూ. 1 కోటితో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని, నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరిన రహదారులు, బ్రిడ్జిల పుననిర్మాణాని కి సంబంధిత మంత్రులు, అధికారులకు ప్రతిపాదనలు అందించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, తాజాగా రూ. 16.70కోట్ల సిఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మారుమూల బీ పల్లెల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామం మెరిసేలా..మురిసేలా అభివృద్ధి చేసి ప్రజలముందు ఉంచుతామని కూనంనేని స్పష్టం చేశారు.

# కొత్తగూడెం సి ఈ ఆర్ క్లబ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), అక్టోబర్ 22, సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాల లో ఉన్న సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంభ సభ్యులతో పాటు పరిసర ప్రాంతవాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నది. "మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదారాబాద్ వారి సౌజన్యం తో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని బుధవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ నందు నిర్వహించ బడునని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్ కు చెందిన డా. విశ్వనాధ మహర్షి( ఫోన్ నెం: 9849574706) చే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యం తో ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, మరియు దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియజేసారు. కావున కొత్తగూడెం, పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఉచిత ఆయుర్వేద శిబిరం లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకొనవలసినది జిఎం పి.సామ్యూల్ సుధాకర్ కోరారు.

# ఆటో కార్మికుల శ్రమదానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల నుండి నర్సాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా దట్టంగా చెట్లు పెరిగి రోడ్డును కమ్ముకోవడం తో వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకం తో పాటు, రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుండడం తో అప్రమత్తమైన కాకర్ల ఆటో కార్మికులు అందరూ కలిసి మంగళవారం స్వచ్ఛందంగా శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగిస్తున్నారు. వారు మాట్లాడుతూ దట్టమైన పొదలతో రోడ్డంతా కమ్ముకుపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగించాలని గ్రామ పంచాయతీ అధికారులకు తెలిపినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో , ఆటోలన్నీ నిలిపి అందరం కలిసి స్వచ్ఛందంగా రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగిస్తున్నామని తెలిపారు. వీరి శ్రమదాన ఫలితాన్ని చూసిన పలువురు వాహనదారులు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్.



సి కె న్యూస్ అక్టోబర్ 22 ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని నల్గొండ- ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ బాలుర, బాలికల కేజీబీవీ ఉన్నత పాఠశాలలు , ధర్మసాగర్ జూనియర్ కళాశాల సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అలాగే నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సందర్భంగా ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే డి ఏ లను ప్రకటించాలని, పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకోవాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, గురుకుల పాఠశాలల సమయం పనివేళలు మార్చాలని, గురుకుల పాఠశాలలో కేర్ టేకర్లను నియామకం చేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ప్రకటించాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని . గత ఐదున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం , ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30% ఫిట్మెంట్ సాధనలో, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల సాధనకు, గత 11 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, అలాగే కేజీబీవీ ఉపాధ్యాయుల బదిలీలు జరగడానికి ఎంతో కృషి జరిగిందని నర్సిరెడ్డి అన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మిగతా సమస్యల పరిష్కారం కోసం తాను రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మురళి, ధర్మ ప్రకాష్ , టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, జిల్లా కార్యదర్శి కే సదానందం. టీఎస్ యుటిఎఫ్ ధర్మసాగర్ మండల శాఖ బాధ్యులు సురేష్ ,గణేష్ , కిరణ్మయి , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ.

భద్రాచలం ఐ టి డి ఏ



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22:

గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలు కల్పించామని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు.

మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నడప బడుతున్న, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన బాల,బాలికలు 75 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లి దండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేశామని అన్నారు. ఆరవ తరగతిలో 21 సీట్లు, ఏడవ తరగతిలో 07 సీట్లు, ఎనిమిదో తరగతిలో 08 సీట్లు, పదో తరగతిలో 02 సీట్లు లాటరీ పద్ధతిలో డ్రా తీసి ఎంపిక చేయడం జరిగిందని ఆమె అన్నారు. పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పని సరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాల బాలికలకు ఆమె అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఈఓ రామ, ఏ సి ఎం ఓ రమణయ్య, వికాసం పాఠశాల హెచ్ఎం అరుణ కుమారి, ఏటీడీవోలు చంద్రమోహన్, రాధమ్మ, ఏవో ప్రమీల బాయ్ మరియు రామకృష్ణారెడ్డి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22, సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఉచిత ఆయుర్వేద వైద్య వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద హైదరాబాద్ వారి సౌజన్యంతో కొత్తగూడెం ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని బుధవారం ఉదయం: 9.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రుద్రంపూర్ సేవా సెంటర్ నందు నిర్వహించబడునని కొత్తగూడెం జనరల్ మేనేజర్, ఎం.షాలెం రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదుకు చెందిన డాక్టర్ విశ్వనాథ మహర్షి ఫోన్ నెంబర్ 9849574706 చే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించబడనని డాక్టర్ ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వనున్నట్లు తెలియజేశారు. డెంగ్యూ, వైరల్, ఫీవర్, బిపి, మధుమేహం, చర్మవ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నిటి నుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్ధతులు సూచనలు, సలహాలు ఇస్తారని తెలియజేశారు. కొత్తగూడెం పరిసర ప్రజలు కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిఎం ఎం. షాలెం రాజు కోరారు.

## అక్టోబర్ 24న దుబాయ్ బైక్ రైడ్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ....

- జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -22: ఈనెల 24 న మోడల్ కెరీర్ సెంటర్ గవర్నమెంట్ ఐటిఐ (టేకులపల్లి) ఖమ్మం నందు దుబాయ్ బైక్ రైడ్ ఎన్రోల్మెంట్ నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
దుబాయ్ (యూఏఈ) లో బైక్ రైడర్స్ డెలివరీ బాయ్స్ కి అధిక డిమాండ్ ఉన్నదని, ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో ఈ ఉద్యోగాలు ఉంటాయని, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అభ్యర్థులకు రిక్రూట్ మెంట్ కొరకు టామ్ కామ్ సహాయం చేస్తుందని తెలిపారు.
ఈ ఉద్యోగాలకు అభ్యర్థులు 21 నుండి 40 వయస్సు కలిగి తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి, కనీసం మూడు సంవత్సరాల ఇండియన్ టూవీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు పాస్పోర్ట్ తప్పనిసరిగా ఉండాలని, ఏదైనా ఫుడ్ డెలివరీలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, మరిన్ని వివరాల కోసం %షుష్.శీఎశీవ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% ని, 9440049861, 9440050951, 9440051452 నందు సంప్రదించాలని ఉపాధికల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చెద్దాం.

- ఎమ్మెల్యే శిరీష విజయ్ భాస్కర్.



సీ కే న్యూస్ రంపచోడవరం ఆర్ సి ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ్ భాస్కర్ రంపచోడవరం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కొరకు నియోజకవర్గం రంపచోడవరం, మారేడుమిల్లి, వై రామవరం, దేవీపట్నం, గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ అంబేద్కర్ ముందుగానే వంద రూపాయలు కట్టుకోవాలని కార్యకర్తల్లో ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు, సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు 2 లక్షల నుంచి 5 లక్షల వరకు తెలుగుదేశం పార్టీ పెంచిందని అన్నారు. మన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ నమోదు చేసుకోవాలని గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి సూచించారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఏడు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలి.






- నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం.
- పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి.
- నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పలు కేసులు వివరాలను, వాటి పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొత్త కొత్త టెక్నాలజీల తో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల నుండి నగదు మాయం చేస్తున్నారు. ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు అనునిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్ధాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణాచర్యలు చేపట్టాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదిలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లల పై అఘాయిత్యాల కు పాల్పడే నేరస్తుల పై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులందరూ తమ క్రింది స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు వ్యక్తిగత జీవితంలో మరియు ఉద్యోగ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో ఫింగర్ ప్రింట్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన చంద్రుగొండ ఎస్సై స్వప్నను అభినందించారు.
ఈ సమావేశంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగాలకు పోరాటాలకు పురిటి గడ్డ సిపిఐ .

- అయోధ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు





సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 21, త్యాగాలకు, పోరాటాలకు పురిటి గడ్డ భారత కమ్యూనిస్టు పార్టీ అని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య పిలుపునిచ్చారు. మంగళవారం నాడు చిక్కుడుకుంట గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం కామిశెట్టి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బి అయోధ్య హాజరై మాట్లాడుతూ అనేకమంది నాయకులు త్యాగాల ,పోరాట ఫలితంగానే ఈ ప్రాంతంలో పేదవారు నివసిస్తున్నారని , మైస కొండయ్య లాంటివారు పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి ,కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పనిచేశారని, అనేక గ్రామాలు , ఇండ్లు నిర్మించి, రోడ్లు, విద్యుత్తు స్కూల్స్ నిర్మించినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులకు ఉందని, వారు త్యాగాలు వృధా కాకుండా ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. మణుగూరు భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి భూములను ఇవ్వనంటే రైతులతో ఆనాడు నేను సిపిఐ పార్టీ నాయకుడిగా ముందుండి రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి ,అనేక మంది రైతులను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి వారిని ఒప్పించి, ఉద్యోగాలు ఇప్పించడంలో సిపిఐ పాత్ర ముఖ్యమైనదని దీన్ని ఎవరుమర్చిపోరాదని వారు గుర్తు చేశారు. అధికారులు కొంతమంది సిపిఐ త్యాగాలను ,పోరాటాలను విస్మరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల కావస్తున్న సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున శాఖ నిర్మాణ మహాసభలు ఏర్పాటు చేయాలని పార్టీ ఇచ్చే పిలుపులకు పెద్ద ఎత్తున తరలిరావాలని ,శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ,దీనికి అందరూ ఐక్యంగా కలిసి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య రామంజివరం మాజీ సర్పంచ్ బాడిస సతీష్ తదితరులు హాజరైనారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా: బట్ట రామారావు
సహాయ కార్యదర్శిగా: బట్ట సాంబయ్య కోశాధికారిగా:: మేడ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగాబీ అలవాల సత్యంను 11మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు

## ప్రధాన తపాలా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి.

మాజీ ఏ జి పి పడిసిరి శ్రీనివాస్.




సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో ప్రదాన తపాల కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని న్యాయవాది, మాజీ ఏజిపి పడిసిరి శ్రీనివాస్ కోరారు .ఎటపాక మండల కేంద్రంగా ఉన్నపుడు ప్రజలు అనేక పనులు మీద వస్తారు. ప్రధాన తపాలా కార్యాలయం అందుబాటులో లేకపోవడం వల్ల స్టాంపులు లేకపోవడం, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్ పంపాలంటే 20 కిలో మీటర్లు వెళ్లి నెల్లిపాక నుండి పోస్ట్ చేయాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు ఈ విషయం పై దృష్టి సారించి మండల కేంద్రంలో తపాలా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు అని తెలిపారు.

## కొప్పుసూరులో వైద్య శిబిరం ఏర్పాటు



సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్
ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మొరుమూరు గ్రామపంచాయతీ కొప్పుసురు గ్రామంలో మత శిశు సంరక్షణ వైద్యాధికారి యోహిత ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్ సిడి స్క్రీనింగ్ నిర్వహించి 30 సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి మధుమేహం, రక్తపోటు,నిర్ధారణ పరీక్షలు చేశారు. గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువ ఉన్నందున చిన్నపిల్లలను బయటికి పంపవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
క్షయ వ్యాధిగ్రస్తులకు తప్పనిసరి మందులు వాడాలని మధుమేహం, రక్తపోటు ఉన్నవారు నెలసరి మందులు వాడాలని ఆశా కార్యకర్త ద్వారా ఈ వ్యాధిగ్రస్తులకు మందులు ఇవ్వాలని వైద్యాధికారి ఆశ కార్యకర్తలకు తెలియజేశారు. జలుబు దగ్గు ఉన్నవారు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మూడు రోజులుగా నిల్వ ఉన్న నీరును పారబోయాలని తెలిపారు. బాలింతలు,గర్భవతులు,
క్షయ వ్యాధిగ్రస్తులు, మధుమేహం,రక్త పోటు, ఉన్న వారిని పరీక్షించి మందులు అందజేశారు. వాజేడు ప్రాథమిక వైద్యాధికారి కొమరం మహేందర్ ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సర్వే రికార్డులు వైద్య కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో
హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి,సత్య నాగవేణి, అనుష, ఛాయదేవి, శేఖర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం తాసిల్దార్ నీ అభినందించిన పోదేం వీరయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 22, దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన రహదారి పైన మరి యు ఆంధ్ర ప్రాంతాలై నటువంటి కన్నాయిగూడెం సీతంపేట చింతల గూడెం తదితర ప్రాంతాల్లోని ప్రధాన రహదారి పై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని తానే తన సొంత ఖర్చుతో దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారి అయిన మామిడి అశోక్ కుమార్ వాటికి తాత్కాలిక మరమ్మతులు చేయించి ప్రజల మన్ననల ను పొందారు కావున వారి గొప్ప మనసుకి భద్రాచలం లోని ఫారెస్ట్ డెవలప్మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య వారి క్యాంపు కార్యాలయంలో పిలిపించి సాలువ కప్పి సన్మానించిన ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు
ఈ కార్యాక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవి కుమార్ ,టీపీసీసీ మెంబెర్ నల్లపు దుర్గా ప్రసాద్ ,దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్ ,చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వాజేడు మండల అధ్యక్షులు డెనర్జన్ పాల్గొన్నారు

# నీకు సరుకు ఇస్తాను నీవు ఎంత ఇస్తావు





- బెల్టు షాపులకు జోరుగా మద్యం రవాణా
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆప్కారి వ్యవస్థ

**వేములపల్లి సికె న్యూస్ అక్టోబర్ 22:**నేను మద్యం ఇస్తాను నీవు నాకు ఎంత ఇస్తావు అన్నట్లు సాగుతుంది వేములపల్లి మండల పరిధిలోని మద్యం దుకాణాల దందా.వేములపల్లి మండల పరిధిలోని లైసెన్స్ మద్యం షాపుల పనితీరు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది.వివరాల్లోకెళితే మండల పరిధిలోని చిన్న పెద్ద గ్రామపంచాయతీలు 12 వరకు ఉండగా గ్రామలకు అనుగుణంగా శేట్టిపాలెం మరియు రావువారిగూడెం పరిధిలో రెండు మద్యం దుకాణలు ఉన్నాయి ఇక్కడ సరఫరాకు తగ్గట్టుగా మద్యం కానీ,బీర్లు కానీ దొరకవు ఎందుకనగా ఇవి మొత్తము గ్రామాలలోని బెల్ట్ షాపులకు సరఫరా అవుతుండం గమనార్హం.ప్రభుత్వం ఏపి మద్యం షాపులకు ఆయా ప్రాంతాలలో డిమాండ్ తగ్గట్టు మద్యం షాపులకు సరుకు రవాణా చేస్తున్నా కానీ మద్యం ప్రియులకు అలాంటి చెప్పదగిన మద్యం లేదని మద్యం దుకాణాల యాజమాన్యం చెప్పడం విచారకరం

మద్యం బ్రాండ్స్ మొత్తం బెల్టు షాపులకు రవాణా

మండలంలోని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడంతో సదరు మద్యం దుకాణాల యజమానులు కూడా ఇదే అదునుగా వారితో కుమ్మక్కై మద్యం దుకాణానికి సరఫరా అయ్యే మద్యాన్ని నేరుగా ముందుగానే బెల్ట్ షాపుల యజమానులకు సమాచారం ఇచ్చి కృత్రిమ కొరతను సృష్టించి మద్యం ప్రియులకు తమకు కావాల్సిన బ్రాండ్లను లేవని చెప్పి బెల్టు షాపులకు ఆదాయం పెరిగేటట్టు చూస్తున్న షాపుల యజమానులు మద్యం దుకాణంలో కంటే బెల్టు షాపులలో 30 రూపాయలు ఎక్కువ

ప్రభుత్వ లైసెన్సుదు(వైన్స్)దుకాణాలలో ప్రభుత్వ ఎమ్మార్పీ ధర కంటే 30 రూపాయలు అదనంగా తీసుకుంటున్న కానీ ఆప్కారి వ్యవస్థ చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడం విచారించదగ్గ అంశం బెల్ట్ షాపులలో మద్యంపై 30 రూపాయలు అదనంగా తీసుకుని అందులో పది రూపాయలు కమిషన్ సదరు మద్యం దుకాణాల యజమానులకు మరియు అందులో పని చేసే వర్కర్స్ కి అందిస్తున్నారని మద్యం ప్రియులు గుసగుస మంటున్నారు మాది అధికార పార్టీ మేము ఏమి చేసినా సాగుతుంది అనే విధంగా వ్యవహరిస్తున్న మద్యం దుకాణాల యజమానులు మద్యం కృత్రిమ కొరతను సృష్టించి మద్యం దుకాణాల యజమానులను వివరణ కోరగా మేము లక్షలు పోసి మద్యం షాపులను కొనుగోలు చేశాము ఆ రాబడిని మేము ఎలా అలవర్చుకోవాలి అని కొంతమంది అయితే మేము అధికార పార్టీకి చెందిన వారము మా ఇష్టా రీతిగా చేస్తాము మీ దిక్కున చోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు

ఇకనైనా ఆప్కారి వారు అక్రమ రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

మండలంలో అక్రమంగా బెల్లు షాపులకు మందు రవాణా చేస్తున్న మద్యం దుకాణాల యజమానులపై మరియు అందులో పని చేసే వర్కర్స్ పై నిగా పెట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుకుంటున్నారు

## రైతు భరోసాను వెంటనే ఇవ్వాలి..

- సిపిఎం డిమాండ్...



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 22.** రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు

సోమవారం రాత్రి జాలు కాలువలో జరిగిన సిపిఎం గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసాను ఇస్తానని ఎన్నికల్లో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు రైతు భరోసా ఊసేఎత్తడం లేదని విమర్శించారు పెట్టుబడి సాయం కింద వెంటనే రైతులందరికీ రైతు భరోసాను ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు

అదేవిధంగా నెలల తరబడి రైతులు వరి పంటలు కోస్తున్న మార్కెట్లను నేటికీ ప్రారంభం చేయకపోవడం వల్ల వర్షాకాలం కావడంతో రైతులంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతూ బయట ప్రైవేటు వ్యక్తులకు మద్దతు ధర లేకుండా అమ్ముకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని దీంతో వారు తీవ్రంగా నష్టపోయపోతున్నారని అన్నారు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ వర్షాకాల సీజన్లో కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తూ టార్పిన్ పట్టాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇస్తామని ఒకవైపు చెబుతూనే మరోవైపు ఇందిరమ్మ ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తల కమిటీలను వేస్తున్నారని గ్రామ సభల ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పిస్తూ కమిటీలను ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారుల్ని గుర్తించి ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు

సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయాలని మహిళలకు 2500 రూపాయలు వెంటనే ఇవ్వాలని రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు

ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు పబ్బు నారాయణ,నారీ రామస్వామి,సిర్పంగి కిష్టయ్య,ఆకుల పరమేశ, మద్దెల మారయ్య, కళ్లెం బిక్షపతి, బడే సాబ్, కళ్లెం మారయ్య, శాఖ కార్యదర్శి బండమీది సుందరయ్య, నాయకులు బండమీది సత్తయ్య, ఆకుల రమేష్, ఆకుల రాజు,రాపోతు నవీన్, తదితరులు పాల్గొన్నారు

అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా ఆకుల రాజు, సహాయ కార్యదర్శిగా రాపోతు నవీన్ లను ఎన్నుకోవడం జరిగింది

## ధరణి ఆపరేటర్ వత్సవాయి జగదీష్ (%ూా%2)కు బెయిల్ మంజూరు, విడుదల



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 22:**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం హుజూర్ నగర్, బూరుగడ్డ రెవిన్యూ గ్రామాలలో 36.23 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర వ్యక్తుల పేరున %ూవీ=ూ% పోర్టల్ లోకి అక్రమంగా మార్పిడి చేయడం, రైతుబంధు సొమ్మును కాజేసి అధికార దుర్వినియోగానికి పాల్పడి అరెస్టై హుజూర్ నగర్ సబ్ జైల్లో ఉన్న తహసీల్దార్ జయశ్రీ(%ూా%1),ధరణి ఆపరేటర్ వత్సవాయి జగదీష్ (%ూా%2)ల పనితీరు రాష్ట్రంలోనే చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. కాగా 14 రోజుల జైలు జీవితం అనంతరం మంగళవారం ధరణి ఆపరేటర్ వత్సవాయి జగదీష్ (%ూా%2) బెయిల్ మంజూరై విడుదల అయినట్లు సమాచారం.

## స్వామి అమ్మవార్ల జోడు సేవ. స్వామివారి నిత్య రాబడి. రూ.12.37 లక్షలు



**యాదగిరిగుట్ట, సికె న్యూస్** :పోలీస్ నిఘ: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి యాదాద్రి క్షేత్రంలో భక్తులు ఆలయంలో జరిగిన నిత్య పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయంలో సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించిన ఆలయ అర్చకులు. అభిషేకం అర్చన అనంతరం భక్తులకు సర్వదర్శనాలు కల్పించారు. స్వామివారి దర్శనం తో పాటు ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన , ప్రకార మండపంలో సుదర్శన నరసింహ హోమం, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.సాయంత్రం జరిగే స్వామి అమ్మవార్ల వెండి జోడు సేవలను ఊరేగించారు. స్వామివారి నిత్య రాబడిలో భాగంగా మంగళవారం రోజున ఆదాయం రూ.12,37,662, వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు సురేంద్ర చార్యులు, నరేష్ కుమార్ చార్యులు, ప్రశాంత్ కుమార్ చార్యులు,ఆలయ ఇంచార్జ్ నాగరాజు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి



**సి కె న్యూస్ వలిగొండ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 22.** భువనగిరి కలెక్టరేట్ %ాజ,ా, దీజ,జుదీజ%, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ?7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలోయాదాద్రి కలెక్టరేట్ ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ రణరంగంగా మారింది ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి ? లక్ష50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు ఈ సమావేశంలో వట్టెం మధు ,కరుణాకర్ రెడ్డి, ఎత్తరి చందు,భూక్య బాలాజీ నాయక్,నల్ల గుణవర్ధన్,విజ్ఞాన్,జస్వంత్,ఉపేందర్,మనసా,శంకర్, నవీన్,వాసు, శిరీష,రమాదేవి ఉషాశ్రీతదితరులు పాల్గొన్నారు,

## పంచాయితీ సెక్రటరీ జిల్లా ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ గా

గుగులోతు నాగేశ్వరరావు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 22** తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరమ్ (%చీ+ూ%) అనుబంధం సూర్యాపేట జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గా గుగులోతు నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. %ుచీ+ూ% కార్యలయం సూర్యాపేటలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. గుగులోతు నాగేశ్వరరావు ప్రస్తుతం హుజూర్ నగర్ నియోజకర్గంలో గరిడేపల్లి మండలం గరిడేపల్లి పంచాయితీ సెక్రటరీ గా పని విధులు నిర్వర్తిస్తున్నారు.

## పంచాయితీ సెక్రటరీ జిల్లా ఫోరం అధ్యక్షులుగా పిడమర్తి ఇంద్రబాబు








**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 22** తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరమ్ (%ుచీ+ూ%) అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు. %ుచీ+ూ% కార్యలయం సూర్యాపేటలో మంగళవారం జరిగిన సమావేశం లో ఎన్నిక జరిగింది. పిడమర్తి ఇంద్రాబాబు ప్రస్తుతం హుజూర్ నగర్ నియోజకర్గంలో గరిడేపల్లి మండలం గానుగబండ పంచాయితీ సెక్రటరీ గా పని చేస్తున్నారు. ఇంద్రభాబు %ుచీ+ూ% అనుబంధ పంచాయితీ సెక్రటరీ పోరం జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కావడం పట్ల పంచాయితి కార్యదర్శులు, నియోజకవర్గ ఎమ్ అర్ పి ఎస్ నాయకుల హర్షం వ్యక్తం చేశారు.



దిశా పటానీ యొక్క ఫ్యాషన్ గేమ్ ఎల్లప్పుడూ వక్రరేఖ కంటే ముందు ఉంటుంది

# ప్రభాస్ బర్త్ డే.. ఇది ఎవరూ ఊహించలేదుగా!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు ఎలాంటి ఫ్యాన్ బేస్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతోపాటు పాన్ ఇండియాలో వేరే లెవల్ ఫ్యాన్ బేస్ ఆయన సొంతం. వారంతా ప్రభాస్ నటించిన సినిమాలు ఎప్పుడు వస్తాయోనని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఆయన యాక్ట్ చేస్తున్న మూవీల అప్డేట్స్ వచ్చినా సంబరపడిపోతుంటారు. అదే సమయంలో డార్లింగ్ పుట్టినరోజును పెద్ద పండుగలా జరుపుకుంటారు. / అక్టోబర్ 23వ తేదీన ప్రభాస్ బర్త్ డే కనుక.. ఫ్యాన్స్ ఓ రేంజ్ లో సెలబ్రేట్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకోసం ఇప్పటికే ప్లాన్స్ వేసుకుంటున్నారు. రచ్చ రచ్చ చేయాలని చూస్తున్నారు. అదే సమయంలో సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. హీరోల బర్త్ డేలతో పాటు స్పెషల్ అకేషన్స్ కు ఇప్పటికే రిలీజైన మూవీలు మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝు౦% – సురేఖ వాణి, సుప్రీతా గ్లామర్ షో.. క్యూట్ కాంబినేషన్ ఇప్పుడు ప్రభాస్ వంతు వచ్చింది. ఆయన బర్త్ డే సందర్భంగా రీరిలీజ్ ట్రెండ్ మరోస్థాయికి చేరనున్నట్లు నెట్టింట జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రభాస్ ఇప్పటికే నటించిన ఐదుకు పైగా సినిమాలు ఒకే రోజు రీరిలీజ్ కు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సలార్, ఛత్రపతి, చక్రం, మిస్టర్ పర్ఫెక్ట్, బిల్లా అక్టోబర్ 23న రీరిలీజ్ అవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. మరిన్ని సినిమాలను కూడా మళ్లీ రిలీజ్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఝు౦% – హీటెక్కించేలా ఆ బ్యూటీ హాట్ సెల్ఫీ! ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అదే కనుక జరిగితే నెవ్వర్ బిఫోర్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. షాకింగ్ గా ఉందని.. అస్సలు ఊహించలేదని చెబుతున్నారు. ఒకటి లేదా రెండు సినిమాలు ఒకే గానీ ఐదు కన్నా ఎక్కువ చిత్రాలు.. అది కూడా ఒకేరోజు రీరిలీజ్ అంటే మామూలు విషయం కాదని అంటున్నారు. ఫ్యాన్స్ సంబరాలు.. సందడి వేరే లెవెల్ లో ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇక ప్రభాస్ చేతిలో ఉన్న సినిమాల నుంచి కూడా ఆయన బర్త్ డే సందర్భంగా అప్డేట్స్ రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన రాజా సాబ్ మూవీ షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఇప్పటికే మేకర్స్ ప్రభాస్ లుక్స్ ను రిలీజ్ చేయగా.. పుట్టినరోజు నాడు మరో సర్ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దాంతోపాటు ఆయన లైనప్ లో ఉన్న మరిన్ని ప్రాజెక్టుల మేకర్స్ కూడా అప్డేట్స్ ఇవ్వనున్నట్లు సమాచారం. అవేంటో తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే.



ఈ ఫోటోలలో నిధి అగర్వాల్ చక్కదనం యొక్క ప్రతిరూపం

# నాని అలాంటి సెన్సిటివ్ టాపిక్ ని టచ్ చేస్తున్నాడా?




నేచురల్ స్టార్ నాని నిర్మాతగానూ సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. వాల్ పోస్టర్ సినిమా అనే బ్యానర్ స్థాపించి, తన సమర్పణలో నిర్మాత ప్రశాంతి తిపిర్నేని తో కలిసి మూవీస్ తీస్తున్నారు. కంటెంట్–డ్రివెన్ చిత్రాలను నిర్మిస్తూ, న్యూ టాలెంట్ ని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. ఈ విధంగా విమర్శకుల ప్రశంసలతో పాటుగా కమర్షియల్ సక్సెస్ అందుకుంటున్నారు. నాని సమర్పణలో త్వరలో "కోర్ట్" అనే కొత్త సినిమా రాబోతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన న్యూస్ చక్కర్లు కొడుతోంది.
ప్రియదర్శి పులికొండ ప్రధాన పాత్రలో రామ్ జగదీష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం "కోర్ట్". దీనికి 'స్టేట్ %ఎం% ఎ నోబడీ' అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్ లైన్ పెట్టారు. ఇటీవలే ఈ సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లారు. టైటిల్ కు తగ్గట్టుగానే ఇదొక కోర్ట్ రూమ్ డ్రామా అని తెలుస్తోంది. అయితే దీంట్లో ఓ వివాదాస్పద అంశాన్ని ప్రస్తావించబోతున్నారని, సినిమాలో పోక్సో యాక్ట్ గురించి చర్చించబోతున్నారని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. %ూశ్రీంశీ =ఝు౦% – యంగ్ హీరోతో వెంకీ న్యూ కాంబో భారతదేశంలో లైంగిక వేధింపులు, లైంగిక నేరాలు, దోపిడీల నుండి పిల్లలను రక్షించే లక్ష్యంతో చేసిన చట్టమే పోక్సో యాక్ట్ (%ూాజుూా%). పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం. దీని ప్రకారం పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు విధిస్తారు. చైల్డ్ ప్రోనోగ్రఫీ వంటి తీవ్రమైన లైంగిక వేధింపుల కేసుల్లో జైలు శిక్ష విధించడంతోపాటు, కొన్ని సందర్భాల్లో మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉంది. మైనర్లపై జరుగుతున్న అత్యాచాలన్నీ ఈ పోక్సో చట్టం పరిధిలోకి వస్తాయి. ఇటీవల జానీ మాస్టర్ అరెస్ట్ అయింది కూడా ఈ కేసులోనే. అయితే ఇప్పుడు 'కోర్ట్' సినిమా కథంతా ఈ చట్టం చుట్టూనే తిరుగుతుందని అంటున్నారు. %ూశ్రీంశీ =ఝు౦% – విశ్వంభర కాదు.. ఆ సినిమాతోనే అకీరా ఎంట్రీ? అన్యాయంగా ఓ కేసులో ఇరికించిన ఓ కుర్రాడి కోసం జరిగే న్యాయ పోరాటం చుట్టూ 'కోర్ట్' కథ తిరుగుతుందని సమాచారం. ఇందులో ప్రియదర్శి లాయర్ పాత్రలో కనిపించనున్నారు. పోక్సో చట్టాన్ని కొందరు తమ స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శ కూడా ఉంది. ఆ అంశాన్ని కూడా ఈ సినిమాలో చర్చించబోతున్నారట. క్లైమాక్స్ పార్ట్ అందర్నీ ఆలోచింపజేస్తుందని అంటున్నారు. దర్శకుడు రామ్ జగదీష్ సున్నితమైన అంశాన్ని తీసుకొని మంచి డ్రామా రాసుకున్నారని, ఇది నచ్చే నాని సినిమా తీయడానికి ముందుకు వచ్చారని అంటున్నారు. %ూశ్రీంశీ =ఝు౦% – సంక్రాంతి రిలీజ్.. అనిల్ కు పెద్ద పనే పడింది! 'కోర్ట్' చిత్రంలో శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీదేవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూరుస్తున్నారు. దినేష్ పురుషోత్తమన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. విఠల్ కొసనం ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. రామ్ జగదీష్, కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి కలిసి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడి కానున్నాయి. ఇకపోతే నాని సమర్పణలో ఇప్పటి వరకు 'అ!' 'హిట్' 'హిట్ 2' సినిమాలు వచ్చాయి.